# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 12 మార్చి 2023


## మెజార్టీ ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వైపే



**కడప, మార్చి 11 ప్రభాతవార్త :** అధికార పార్టీ అభ్యర్థి తన స్కూల్‌లో పని చేస్తున్న ప్రైవేట్ టీచర్ల సంక్షేమాన్ని ఏరోజు పట్టించుకోలేదు కానీ వాళ్లఓట్లతో అందల మెక్కాలనుకుం టున్నాడు. ఆ కోటను బద్దలు కొట్టాడని,ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల అభిమానాన్ని రూపాయి డాక్టర్ చూరగొన్నారని, శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చామల అనిల్ వెం కటప్రసాద్‌రెడ్డి టీచర్లు, మద్ధతుదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. మెజార్టీ ప్రైవేట్ టీచర్లు, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వెంట ఉన్నారనే ఇంటెలి జెన్స్ రిపోర్టు రావడంతో ఆయనను కేసులో ఇరికించి, ఈరెండు రోజులు ఇబ్బంది పెట్టి పోల్ మానేజ్‌మెంట్‌లో అక్రమాలు చేసి గెలవాలనే పన్నాగంతో ఆయన అరెస్టుకు తెరలేపినట్లు తెలుస్తోందని అన్నారు. కరోన ఫస్ట్ వేవ్‌లో ప్రాణాన్ని పణంగా పెట్టి సమాజానికి టీచర్లకు చేయి పట్టుకుని మరీ చికిత్స చేసిన ఒక డాక్టర్ మీద ఇన్ని కుట్రలు అవసరమా..? విచ్చల విడిగా డబ్బులు పంచుతున్నారు. అయినా ఒక్క కేసు లేదు. అలాంటిది రూపాయి డాక్టర్ డబ్బులు పంచుతున్నాడని, కేసు పెట్టడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. రాజు తల చుకుంటే దెబ్బలకు కొదవా.. అన్నట్లు ఆయన వాహనాన్ని సీజ్ చేశారు. గత ఆరు నెలలుగా నేను నాతో ఉన్న టీచర్లు ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, ఎన్నో కుట్రలను ఎదుర్కొని నిలబడ్డామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరుపున ధీటుగా పోరాడుతున్నామని అందుకే తన మీద తనతో ఉన్న టీచర్ల మీద కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని, అరచేయి అడ్డుపెట్టి సూర్యున్ని ఆపడం ఎవరి తరం కాదని తెలిపారు.






## కడప వన్‌టౌన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**కడప క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:**



కడప నగరంలోని వన్‌టౌన్ మోడల్ పోలీసు స్టేషన్‌ను కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో పలు సమస్యలపై సీఐ నాగరాజుతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి వాటిని అరికట్టాలని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాశాలల వద్ద విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## ర్యాండమైజేషన్ పక్రియ ద్వారా పోలింగ్ సిబ్బంది నియామకం

### జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

**కడప, మార్చి 11 ప్రభాతవార్త :**



ఈ నెల 13న పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించామని జిల్లా జాయింట్ కలెక్టరు సి.ఎం. సాయి కాంత్ వర్మ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ఎన్ఐసిలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు.. సాఫ్టవేర్ ద్వారా 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, పట్టభద్రులకు సంభందించి జిల్లాలో 131 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ 131 పోలింగ్ కేంద్రాలకు 131 మంది పీవోలు, 131 మంది ఏపీవోలు, 131 మంది ఓపివో-1 లు, 106 మంది ఓపివో-2 లు.. మొత్తం 499 మంది పోలింగ్ సిబ్బంది , అలాగే 131 మంది సూక్ష్మ పరిశీలకుల ను నియమించామన్నారు. రిజర్వులో 49 మంది పీవోలు, 51 మంది ఏపీవోలు, 135 మంది ఓపివోలు ..మొత్తం 235 మంది పోలింగ్ సిబ్బంది కాగా 22 మంది సూక్ష్మ పరిశీలకులను రిజర్వులో నియమించామని జేసి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఎన్ఐసి డిఐఓ టి.ఆర్.విజయకుమార్, సిపిఓ ఏ.వెంకటరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శివారెడ్డి , ఎన్ఐసి డిఐవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మనసుదోచేది ఎవరు ?

### ఉపాధ్యాయ వర్గాలలో పెరిగిన ఎం.వి. రామచంద్రారెడ్డి గ్రాఫ్

### రెండవ స్థానం కోసం వంటేరు కత్తి మధ్య వార్ - త్రిముఖ పోటీలో ఎం.వి. ముందుంజ

**కడప, మార్చి 11 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. ఒం టేరు శ్రీనివాసులురెడ్డి, కత్తి నరసింహారెడ్డి, **ఎంవి రామచంద్రారెడ్డి**లతోపాటు మొత్తం 12 మంది అభ్యర్థులు తమ భవిష్య త్తును పరీక్షించుకోబోతున్నారు. గత శాసనమండలిలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన కత్తి నరసింహారెడ్డి ఒంటేరు శ్రీనివాసులరెడ్డితో పాటు ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు **ఎం.వి.రామచంద్ర రెడ్డి** కూడా పోటాపోటీగా బరిలో నిలిచారు. ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి కత్తి నరసింహారెడ్డిల కంటే భిన్నంగా ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహిస్తూవచ్చారు అటు ప్రైవేటు ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులందరి మద్దతు కూడా గడుతూ బరిలో ఉన్న 12 మంది అభ్య ర్థులలో **యం.వి.** కి విజయం ఖాయమనే దిశగా మద్దతు కూడగట్టుకున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘాలతో పాటు 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో **యం.వి.** కి ఎన్నికల ముందే వారు వన్ సైడ్ చేసేశారు. గత శాసనమండలి ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కత్తి నరసింహారెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని ఎస్.టి.యు రాష్ట్ర నాయకత్వం ఎన్నికల్లో కూడా కత్తి నరసింహారెడ్డి ద్వంద వైఖరి అవలంబించాడని ఆ సంఘంలో ఒక వర్గం పూర్తిగా కత్తి నరసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడం కత్తికి చాలా మైనస్ అయింది. మరొకవైపు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి పైన కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి మోడల్ స్కూల్ లో పనిచేసేటువంటి ఉపాధ్యాయులకు జీతాలు పెంచిస్తామని పర్మినెంట్ చేయిస్తామని ఇలా అనేక హామీల ఇచ్చి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. త్రిముఖ పోటీలో కత్తి నరసింహారెడ్డి గత తప్పిదాలతోనూ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డిలు ఆరోపణలతో రేసులో **యం.వి.** కన్నా వెనుకబడిపోయారన్న వాదనలు నిండుగా ఉన్నాయి. అధికార గణంతోనూ అధికారపక్షంతోను మంచి సంబంధాలు ఉండి ఒక వ్యవస్థతో ఉన్నటువంటి **యం.వి.** లాంటి వారితో తమ సమస్యల పరిష్కారం అవుతుందని ఉపాధ్యాయ వర్గం మొత్తం భావిస్తోంది గతంలో **యం.వి.** చేసిన అనేక సామాజిక కార్యక్రమాలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నేతగా చేసిన అనేక మంచి పనులు ఆయనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయ శిఖరాలకు చేర్చే విధంగా ఉంది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నెలకొన్న బోతున్న త్రిముఖ పోటీలో**యం.వి. రామచంద్రారెడ్డి** సులభంగా గట్టెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న ఎన్నికలు వారి భవిష్యత్తును దిశా నిర్దేశం చేయబోతున్నాయి

## టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే కురబలకు సముచిత స్థానం

### కురబ, కుమ్మర కార్పోరేషన్‌లు ఏర్పాటు చేస్తాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్



అంగళ్ళులో అభివాదం చేస్తున్న లోకేష్, కుమ్మరులు బొమ్మలు బహుకరణ చేస్తున్న దృశ్యం

**కురబలకోట, మార్చి 11 ప్రభాతవార్త :** కురబలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం యువగళం పాదయాత్రలో భాగంగా కురబలకోట మండలంలోని గౌనివారిపల్లె నుంచి నారాలోకేష్ పాదయాత్ర నియోజకవర్గంలో రెండవ రోజు ప్రారంభించారు. ఈ పాదయాత్రకు అధికసంఖ్యలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. విశ్వం కళాశాల వద్ద కురబ కులస్థులు నారాలోకేష్‌ను కలసి సమస్యలపై విన్నవించారు. ఈసందర్భంగా వారు కురబ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి వ్యవసాయ, విదేశీవిద్య, వ్యాపారం, కుటీరపరిశ్రమల స్థాపనకు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పనకు ప్రత్యేక ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, కురబలు అధికశాతం గొర్రెల పోషణపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రకృతి వైపరిత్యాల వల్ల గొర్రెల కాపరులు, గొర్రెలు మృతి చెందుతున్నారని, వారికి ఆర్తికసాయం చేయాలని గొర్రెల పెంపకం చేపట్టాలని, పోషణ, వైద్య మార్కెట్‌సౌకార్యలు కల్పించి పెంపకానికి భీడుభూములు కేటాయించాలని విన్నవించగా నారాలోకేష్ మాట్లాడుతూ నిర్వీర్యమైన కార్పోరేషన్‌లను మళ్ళీ పునరుద్దరిస్తామని త్వరలో పలమనేరు, అనంతపురంలో కురబలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కురబలకు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా అభివృద్ది చేసేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని వారికి భరోసా ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో టిడిపికి పూర్తి మద్దతు కల్పించాలని కురబలను కోరారు. అనంతరం చిన్న తట్టివారిపల్లె వద్ద స్థానికులతో సెల్ఫీలు దిగారు. అంగళ్ళులో నారాలోకేష్‌కు ప్రజలు, అభిమానులు అభివాదాలు తెలిపారు. సెల్ఫీ దిగి స్థానికులతో ముచ్చటిస్తూ అభివాదంచేస్తూ పాదయాత్రను కొనసాగించారు. కంటేవారిపల్లె వద్ద కుమ్మరులు నారాలోకేష్‌కు వారి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరుల కుటుంబాలను ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని ప్రత్యేకకార్పోరేషన్ మంజూరు చేసి సబ్సిడీపై రుణాలు, పనిముట్లు, నూతన టెక్నాలజీ ద్వారా టెర్రకోట బొమ్మలు తయారు చేసే వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. కంటేవారిపల్లె వద్ద సిఎఫ్‌సి బిల్డింగ్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. వారికి అన్ని విధాలుగా ఆదుకొంటామని యువనేత నారాలోకేష్ హామీ ఇచ్చారు. నారాలోకేష్ మట్టిబొమ్మలను తయారుచేసే కుమ్మరిసారె చక్రంను తిప్పారు. కుమ్మరులు మట్టి బొమ్మలను నారాలోకేష్‌కు బహుకరిస్తూ సెల్ఫీలు దిగారు. యువగళం పాదయాత్రలో తంబళ్ళపల్లె యువనేత కట్టా దొరస్వామినాయుడు యువగళం కోసం రూ.2లక్షల చెక్కును నారాలోకేష్ అందజేయగా అభినందించారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల వారిని కలుపుకొని పోయి 2024లో తంబళ్ళపల్లె నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడాలని కోరారు. అనంతరం కంటేవారిపల్లె వద్ద విడిది కేంద్రం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్ర తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ జి.శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, నాయకులు వైజి.రమణ, యల్లారెడ్డి, సురేంద్రయాదవ్, మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, అయూబ్, గడ్డం నరసింహులు, శివనారాయణ, డిఆర్.వెంకటరమణారెడ్డి, రుద్రాబాలక్రిష్ణ, తిమ్మరాయుడు, కువైట్ శంకర్, గుత్తికొండ త్యాగరాజు, నారాయణస్వామి, మొటుకుశివ అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించారు

### పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి



**రాయచోటి , మార్చి 11 ప్రభాతవార్త :** ఇంటర్ మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి ఇంటర్మీడియేట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు మరియు సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్ఓ సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ఇంటర్ మీడియట్, ఏప్రిల్ 3నుంచి 18 వతేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించి 144 సెక్షన్ విధించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7.00 గంటల నుండి పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ వారికి సూచించాలన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను ఏర్పాటు చేసి 108 వాహనం అందుబాటులో ఉంచాలన్నారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు లా అండ్ ఆర్డర్ తప్పక పాటించాలన్నారు.

## క్రీడాకారుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి , మార్చి 11 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని క్రీడాకారులకు ఎల్లవేళలా తోడుంటామని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని ఈద్గా మైదానంలో అబూసిద్దిక్ ట్రావెల్స్ స్పాన్సర్ షిప్‌తో, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలను శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.తొలుత ఆయన క్రీడాకారులును పరిచయం చేసుకున్నారు.టాస్ వేసి ఫైనల్ పోటీలను ప్రారంభించారు.కొద్దిసేపు ఆయన బ్యాటింగ్ చేసి క్రీడాకారులును ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇరవై రోజుల పాటు నలభై మ్యాచ్ లును ఈద్గా మైదానంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించి నేడు ఫైనల్స్ జరుగుచుండడం హర్షణీయమన్నారు.టి-20 మ్యాచ్‌లు రాయచోటిలో జరగాలని ఆయన ఆకాంక్షించారు. గెలుపోటములును సమానంగా క్రీడాకారులు స్వీకరించాలన్నారు. యువత ఆవేశాలుకు ఎప్పుడూ లోనూ కాకూడదని, క్రమశిక్షణ,మంచి గుణాన్ని పెంపొందించు కోవాలన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా రాయచోటి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సారథ్యంలో త్వరలో సుమారు ఇరవై ఎకరాలలో రూ 50 కోట్ల నిధులుతో క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుందన్నారు.వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నారన్నారు. వైఎస్ఆర్ సిపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఈద్గా అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ల కృషి గొప్పదన్నారు.విన్నర్స్ కు రూ 50 వేలు బహుమతిని తాను, రన్నర్స్ కు రూ 30 వేలు బహుమతిని అబూ సిద్దిక్ ట్రావెల్స్ వారు అందాచేస్తు న్నారన్నారు.ఈద్గా ప్రాంగణంలో ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డినిధులుతో జరుగుతున్న వజు ఖానా నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. రాయచోటి పట్టణంలోని ఈద్గా లో వజు ఖానా నిర్మాణం పనులను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. త్వరితగతిన, నాణ్యతగా నిర్మాణ పనులను రంజాన్‌లోగా పూర్తయ్యేలా చూడాలని ఈద్గా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడైన బేపారి మహమ్మద్ ఖాన్‌కు ఎంఎల్ఏ సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆసీఫ్ అలీఖాన్,ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, పల్లా రమేష్, జానం రవీంద్ర యాదవ్, అన్నసలీం, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రియాజుర్ రెహమాన్, వెంకటేసు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్‌పై పీడీ యాక్ట్

**కడప క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:**



చాపాడు మండలం ఖాదర్‌పల్లి గ్రామానికి చెందిన షేక్ సింపతిలాల్ బాషా (37)అనే కరుడు గట్టిన అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ పై పీడీ యాక్ట్ ప్రయోగించినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఆయన వివరాల మేరకు స్మగ్లర్ షేక్ సింపతిలాల్ బాషా 2003 నుంచి 85 దొంగతనం కేసులు నమో దయ్యాయని ఇతనికి అనేక మంది అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబం ధాలున్నాయన్నారు. తమిళనాడు రాష్ట్రం నుంచి కూలీలను తీసుకొని వచ్చి జిల్లా లోని రైల్వే కోడూరు, బాలుపల్లె, సానిపాయ, అట్లూరు, చెన్నూరు, బద్వేలు, గువ్వలచెరువు ఘాట్, సుండుపల్లి అటవీ ప్రాంతాల్లో ఎర్రచందనం చెట్లను నరి కించి వాటిని దుంగలుగా మార్చి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగర్లకు విక్రయించి అక్రమంగా డబ్బులు సం పాదిస్తున్నాడన్నారు. ఇతనిపై పీడీ యాక్ట్‌కు జిల్లా కలెక్టరుకు ప్రతిపాదించగా శని వారం స్మగ్లర్‌పై పీడీ యాక్ట్ కలెక్టర్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిం దని సెంట్రల్ జైలు అధికారులకు స్మగ్లర్‌ను అప్పగించడం జరిగిందన్నారు. ఎవరై నా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు

### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**కడప క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:** జిల్లాలో పారదర్శక ఎన్నికలు నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు, ఎన్నికల ప్రవర్ధనా నియమావళిని ఆర్ఓ అధికారి ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, టాబ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ బూతుల్లోకి తీసుకువెళ్లడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎవరూ గుంపులు ఉండరాదన్నారు. డబ్బు, మద్యం, వస్తువుల ఎర చూపి ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రలోభాలకు పాల్పడరాదన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావలిని ఉల్లంఘించినా, అతిక్రమించినా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎన్నికల కమిషన్ వారికి, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

### కలెక్టర్ విజయ్ రామరాజు



**కడప, మార్చి 11, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహణ కు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయండి. ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రిని పటిష్ట బందోబస్తు మధ్య తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ స్పందన హాలులో.. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ సాయికాంత్ వర్మ, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర గౌడ్ లతో కలిసి.. ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద.. పోలింగ్ సామగ్రిని, సిబ్బందిని తీసుకెళ్లే వాహనాల రూట్ నెంబర్ల వారీగా.. మొత్తం 21 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూటు వారీగా ఎన్ని వాహనాలు ఏర్పాటు చేశారు ? మ్యాన్ పవర్ ఎంతమంది హాజరవుతున్నారు ? అనే అంశాలపై సమీక్షించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద.. ఖచ్చితంగా పోలింగ్ సిబ్బంది హాజరు నమోదు చేయాలని, ఒక్కో పోలింగ్ స్టేషన్ కు కేటాయించిన సిబ్బందితో పాటు.. అదనపు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని రూట్లకు వెళ్లాల్సిన వాహనాలను ఆయా కౌంటర్ల వద్ద క్రమపద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది ఆదివారం ఉదయమే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద సిద్ధంగా ఉండాలన్నారు. బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్ సమయంలో పివోలు, ఏపీవోలతో పాటు.. మైక్రో అబ్జర్వర్స్, వెబ్ కాస్టింగ్ సిబ్బందిని కూడా ఆయా కౌంటర్లలో సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ సామాగ్రిని పటిష్ట బందోబస్తుతో కేటాయించిన వాహనాలలో తీసుకెళ్లాలన్నారు. పోలీసు భద్రతా సిబ్బంది విషయానికి వస్తే.. ప్రతి పోలింగ్ స్టేషన్ కు పోలీస్ సిబ్బందితో పాటు పోలింగ్ సామగ్రిని తీసుకెళ్లే వాహనం వెంట ఒక పైలెట్ వాహనం, బందోబస్తు వాహనం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సిబ్బందికి ఆహారం, డ్రింకింగ్ వాటర్ తదితర అన్ని సదుపాయాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకట రమణ, డ్వామా, డీఆర్డీఏ పిడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, ఎస్డీసి రామ్మోహన్, వివిధ రకాల విధులను కేటాయించిన నోడల్ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు వేశారు... మరమ్మత్తులు మరిచారు..

### వాహనదారుల అవస్థలు

**బద్వేలు అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ మేదర కాల నీలో ఇటీవల కాలంలో సీసీ రోడ్డు నిర్మించారు. అయితే సందు రోడ్డు నుండి ప్రధాన రహదారికి మధ్యలో జాయింట్ వేయకపోవడంతో మరమ్మత్తులకు గురై వాహనాల రాకపోక లు సాగించేటపుడు వాహనాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వాహన దారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఆ రహదారి నుండి సుమిత్రా నగర్, శివా నగర్‌తో పాటు అనేక వీధులకు రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి ప్రతిరోజూ వాహనాలు క్రింద పడి ప్ర మాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. రోడ్డు వేశారు కానీ మెయి న్ రోడ్డు వద్ద జాయింటు కలపకపోవడంతో ఒక్కసారిగా వాహనాలు కింద తగిలి దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అధిక లోడుతో వెళ్ళే ఆటోలు అక్క డ రోడ్డు ఎక్కలేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్ప డింది. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు చొర వ తీసుకొని కనీస మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు కల గకుండా చూడాలని పలువురు కాలనీవాసులు, వాహనదా రులు వాపోతున్నారు.

## తల్లీబిడ్డల ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 11 ప్రభాతవార్త:



సూసైడ్ నోటు రాసి తల్లిబిడ్డల ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన శనివారం మదనపల్లె రూరల్ మండలంలో జరిగింది. పోలీసులు కథనం మేరకు మదనపల్లె రూరల్ మండలం చిప్పిలి గ్రామానికిచెందిన ట్రాక్టర్ డ్రైవర్ చంద్రశేఖర్ భార్య నాగమణి(30) ఇద్దరు కుమార్తెలు పుష్పవతి(11), వైశ్యాలీ(9)లు కలరు. వీరు కూలిపనులు చేస్తూ పిల్లలను చదివించుకొంటున్నారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ వదినతో వివాహేతర సంబంధం పెట్టుకొన్నాడు. దీంతో భార్య భర్తల మద్య ప్రతిరోజూ గొడవలు జరిగేవి. చంద్రశేఖర్ ఇటీవల వదినను పిలుచుకొని వేరే ప్రాంతానికి వెళ్ళిపోయాడు. ఈ విషయంపై పోలీసులకు నాగమణి ఫిర్యాదు చేసింది. శనివారం సూసైడ్‌నోటు రాసి మొదట పిల్లలకు పురుగుల మందు తాపించి, తాను తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఆసుపత్రిలో చికిత్సలు పొంది కొటుకొంటున్నారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 11 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శనివారం జరిగింది. తంబళ్లపల్లెకు చెందిన రమణ భార్య జ్యోతి పక్కంటి వారితో గొడవపడి మనస్థాపంకు గురై నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామసముద్రం మండలానికిచెందిన మాబూసాబ్ కుటుంబ కలహాల తో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి మదనల్లె జిల్లా ఆసుపత్రికి చికిత్సలు నిమిత్తం తరలించారు. మదనపల్లె రెండవ పట్టణ పోలీసులువివరాలు సేకరించి ఆయా స్టేషన్లుకు సమాచారం అందజేశారు.

## నారా లోకేష్‌ను కలిసిన మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్

మదనపల్లె, మార్చి 11

ప్రభాతవార్త:



యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ జోలి పాలెం భవాని ప్రసాద్ కలసి అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు రోజులు పాటు చేపట్టిన యువ గళం పాదయాత్ర విజయ వంతం కావడం పట్ల పార్టీ మరింత బలోపేతం కాగల దన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్‌తో కలసి నారా లోకేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆయన వెంట చెక్కారామ్మోహన్, బంకు నారాయణ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో రాష్ట్ర బృందం తనిఖీలు

మదనపల్లెక్రైం, మార్చి 11 ప్రభాతవార్త :



స్థానిక మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో శనివారం కాయకల్ప ప్రాజెక్టు రాష్ట్ర బృందం తనిఖీలు నిర్వహించారు. డాక్టర్లు హేమంత్‌కుమార్, సురేంద్రనాథ్ వారి బృందం సభ్యులు ఆసుపత్రిలో అన్ని వార్డులను పరిశీలించారు. రోగులను పరామర్శించి అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. డాక్టర్ల సమయపాలన, శస్త్ర చికిత్సలు, కేసుల రెఫర్, భోజనం నాణ్యత అంశాలపై రోగులను అడిగి తెలుసు కొన్నారు. ఎక్స రే, ల్యాబ్, మందులు పంపిణీ, ఆరోగ్యశ్రీ, ఇతర వార్డు లను తనిఖీ చేశారు. మాతాశిశుమరణాలను తగ్గించాలన్నారు. కేసులను రెఫర్ చేయడం తగ్గించాలని డాక్టర్లు సూచించారు. హైరిస్క్ కేసులు మృతివాత పడకుం డా తగిన జాగ్రత్తలు తీసుకొని మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ విభాగం జిల్లా అధికారిణి ప్రభా వతి, ఆర్ఎంఒ దివాకర్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో పార్ట్‌టైం జాబ్స్

సమ్మర్ ఇంటర్న్‌షిప్స్ అనేవి మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ విద్యార్థులకే పరిమితం కావు. హ్యుమానిటీస్, సైన్స్, కామర్స్ నేపథ్యమున్న వారు కూడా తమ ప్రొఫైల్స్‌కు తగిన రంగాలలో ఇంటర్న్‌షిప్‌లు చేయవచ్చు.

హుమానిటీస్ విద్యార్థులు కంటెంట్ రైటింగ్, ఎడిటోరియల్ ఇంటర్న్‌షిప్స్, మీడియా జర్నలిజం ఇంటర్న్‌షిప్‌లు చేయటానికి వీలుంది. సైన్స్ నేపథ్య మున్నవారు ప్రొఫెసర్లూ, శాస్త్రవేత్తల వద్దా, పరిశోధన సంస్థల్లోనూ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇంటర్న్‌లుగా చేరవచ్చు.

కామర్స్ విద్యార్థులకు ఫైనాన్స్, అకౌంట్స్, సిఎ, టాలీ మొదలైన ఇంటర్న్‌షిప్‌లు ఉంటాయి. మొత్తమ్మీద ఎన్‌జిఒ, బిజినెస్ డెవలప్‌మెంట్, ఆపరేషన్స్, సోషల్ అండ్ డిజిటల్ మార్కెటింగ్‌లలో అన్ని రకాల విద్యార్థులూ ఇంటర్న్‌లుగా చేరవచ్చు. తమ పరిజ్ఞానం మెరుగుపరుచుకోవచ్చు.

ఇంటర్న్‌షిప్‌ల వ్యవధి సాధారణంగా 2-6 నెలలు ఉంటుంది. విద్యార్థి తాను అందుబాటులో ఉండగల సమయాన్ని బట్టి వీటిని ఎంచుకునే వీలుంటుంది.

ఒక సంస్థలో ఇంటర్న్‌షిప్ చేసేటపుడు ఒక ప్రొఫెషనల్ వాతావరణంలో పనిచేసే అవకాశం లభిస్తుంది. ప్రొఫెషనల్ కమ్యూనికేషన్‌ను నేర్చుకునే అవకాశమూ ఉంటుంది. ఇది భావప్రకటన నైపుణ్యాలతో పాటు ఇంటర్ పర్సనల్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడంలో, ఐక్యూను పెంచడంలో, పీపుల్, సోషల్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడంలో తోడ్పడుతుంది. అంతేకాదు రియల్ టైం ప్రాజెక్టులపై పనిచేసే అవకాశం లభిస్తుంది. కొత్త సవాళ్లను స్వీకరిస్తూ, రోజువారీ పనిలో భాగంగా కొత్త ఆలోచనలతో రావాల్సి ఉంటుంది. వృత్తిగత వాతావరణంలో పనిచేయడం ద్వారా కొత్త సాంకేతికత, ప్రస్తుతం మార్కెట్‌లో ఉపయోగించే పద్ధతులను తెలుసుకోవచ్చు. సాధారణంగా ఇంటర్న్‌షిప్‌ల్లో దీర్ఘకాల నిబద్ధత అవసరముండదు. వివిధ రంగాల్లో లేదా ఏదైనా ఒక రంగంలోని వివిధ విభాగాల్లో ఇంటర్న్‌షిప్‌ను చేయవచ్చు. ఇది వివిధ స్థాయిల నైపుణ్యాలతో పాటు వివిధ రంగాల్లో అనుభవాన్ని పొందగల అవకాశాన్నీ ఇస్తుంది. భిన్న అవకాశాల పరిజ్ఞాన ఫలితంగా సరైన రంగం ఏదో ఎంచుకునే వీలు ఉంటుంది.

ఇంటర్న్‌షిప్‌లలో కాలేజ్‌కు వెళుతూనే పనిచేసే వీలు కల్పించే పార్ట్‌టైం/వర్క్ ఫ్రం హోం ఆప్షన్లు ఉంటాయి. ఈ విషయంలో చాలా మంది దారి తెలియని స్థితిలో ఉంటున్నారు. నిజానికి ఇదంత సమస్య ఏమీ కాదు. ఏ ప్రాంతం వారైనా సరే ఆసక్తి ఉన్న ఇంటర్న్‌షిప్‌ల కోసం ఆన్‌లైన్/ఆఫ్‌లైన్లో సులువ్గానే వెతుక్కోవచ్చు.

**సమ్మర్ ఇంటర్న్‌షిప్ రకాలు**

విద్యార్థులకు తమ ఆసక్తి, అందుబాటులో ఉండే సమయాన్ని బట్టి ఇంటర్న్‌షిప్‌లను ఎంచుకునే వీలుంది. మేనేజ్‌మెంట్‌ను కెరియర్‌గా ఎంచుకుంటున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఇంటర్న్‌షిప్‌ల పరంగా ఎక్కువ అవకాశాలను అందిస్తున్న రంగాలలో ఇదీ ఒకటిగా నిలిచింది. ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తున్న వాటిలో మార్కెటింగ్, హెచ్‌ఆర్, సేల్స్, ఆపరేషన్స్ మొదలైనవి. ఇంజనీరింగ్: పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి కారణంగా ఇంజనీర్లకు ఎక్కువ గిరాకీ ఉంది. వీరికి వెబ్ డెబలప్‌మెంట్, క్యాడ్ డిజైన్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ మొదలైన వాటిల్లో ఎక్కువ అవకాశాలున్నాయి మీడియా: ఇతర ప్రముఖ ఇంటర్న్‌షిప్ ప్రొఫైళ్లలో కంటెంట్ రైటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ ముందున్నాయి. మీడియా రంగం సోషల్ మీడియా మార్కెటింగ్, బ్లాగింగ్, వీడియో మేకింగ్, జర్నలిజం, కంటెంట్ రైటింగ్ మొదలైన వాటిల్లో అవకాశాలను అందిస్తోంది. డిజైన్: ప్రతి రెండో సంస్థ నేడు డిజైనర్లను ఎంపిక చేసుకుంటోంది. దీంతో ఇది బాగా డిమాండ్ ఉన్న విభాగమయింది. యూఐ/యూఎక్స్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, ప్రొడక్స్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్ మొదలైన ప్రొఫైళ్లన్నీ ఈ కేటగిరీ కిందకే వస్తాయి. నైపుణ్యాలను ఏర్పరచుకోవడంతో పాటు రెజ్యూమ్‌లో అనుభవ విలువలను పెంచడంలో ఇంటర్న్‌షిప్‌లు తోడ్పడతాయి. కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడంతోపాటు వృత్తిగత వ్యవహారాలను అర్థం చేసుకోవడంలో, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి సాయపడతాయి. ఇంకెందుకాలస్యం, మీ సమ్మర్ ఇంటర్న్‌షిప్‌ను అందుకుని వేసవి సెలవ్లలను సద్వినియోగం చేసుకోండి.

వెబ్‌సైట్లు : internshala.com 80వేల సంస్థలకు చెందిన 4+ లక్షల ఇంటర్న్‌షిప్‌లకు వేదికగా ఉంది. ఇది కాకుండా ఇంకా Intern Abroad, HelloIntern, twenty19, LetsIntern సంస్థలు ఇంటర్న్‌షిప్‌ల సమాచారం అందిస్తూ విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి.

## అన్నిటిలో ఆదా చేయవచ్చు

అత్యవసరాలకు ఖర్చు చేయడం ఎలాగూ తప్పదు. మిగతా అవసరాల్లో ఏది ముఖ్యమో.. ఏవి కావో తెలుసుకోవడం దగ్గరే జాగ్రత్త పడవలసి ఉంటుంది. మనం చేస్తున్న ఇతర ఖర్చుల ప్రాధాన్యం తెలుసుకోగలిగితే వృథా వ్యయాన్ని నివారించినట్లే. సామాన్య కుటుంబాల్లో ఈ అవగాహన తప్పనిసరి చేసుకోవాలి. అలా అయితే ప్రతి కుటుంబం నెలకు కొంత ఆదా చేసుకోవచ్చు. అది ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. పెద్ద ట్యూబ్‌లెట్ల, 60 వాల్టుల బల్బుల వాడకాన్ని సందర్భాన్ని బట్టి తగ్గించుకుంటే చాలా వరకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది. తక్కువ సామర్థ్యంతో అధిక వెలుగులు అందించే సీఎఫ్‌ఎల్ బల్బులు వాడటం శ్రేయస్కరం. వీటి వాడకం వల్ల నెలకు 50 నుంచి 80 యూనిట్ల ఖర్చు తగ్గించుకోవచ్చు. టీవి చూసేటప్పుడు ఇతర గదుల్లోని లైట్లు, ఫ్యాన్లు ఆర్పివేయాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో నెలకు 50 యూనిట్ల విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు. ఇలా చేస్తూ పోతే నెలకు రూ.100 నుంచి రూ.200 వరకు మిగులుతుంది.

నగరంలో ఇంటి చుట్టూ స్థలం ఉండటమే తక్కువ. అదీ పెరడు లాంటివి ఉండటం నగర శివారులలో సొంత ఇళ్లు ఉన్నవారికి సాధ్యం. అలాంటి వారు చుట్టూ ఉన్న స్థలంలో కూరగాయల మొక్కలు పండించుకోవచ్చు. ఇంట్లో వాడిన నీటిని మొక్కలకు అందేలా ఏర్పాటు చేస్తే ప్రత్యేకంగా నీరు పెట్టాల్సిన పని కూడా తప్పుతుంది. ఒక రకంగా నీటిని ఆదా చేసినట్లు అవ్వతుంది. కూరగాయల విత్తనాలు వేసి, ఖాళీ సమయాల్లో మొక్కలకు నీరు అందుతుందా చూసుకుంటే కలుపు మొక్కలు ఉంటే తీసి వేయడం, పాదులు తీయడం, తీగల లాంటి వాటికి తాడు కట్టి వేలాడదీయటం వంటివి చేస్తే శరీరానికి వ్యాయామం అవ్వతుంది. మొక్కల మధ్యలో మంచి గాలిని ఆస్వాదించవచ్చు. ఇంట్లో పండిన కూరగాయలు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అదేవిధంగా వంట చేసేటప్పుడు పదార్థాలను నీళ్లలో నానబెట్టి ఉడికిస్తే తొందరగా ఉడుకుతాయి. కుక్కర్ వినియోగంతో గ్యాస్ ఆదా అవ్వతుంది. ఇంట్లో వచ్చే చెత్తను, ఇతర వ్యర్థాలు ఒకచోట పోగుచేస్తే సేంద్రియ ఎరువ్వ తయారవ్వతుంది. ఇది మొక్కలకు ఎరువ్వగా ఉపయోగించుకోవచ్చు. సూపర్‌బజార్లకు, కూరగాయల మార్కెట్‌కు వెళ్లిన ప్రతిసారి క్యారీబ్యాగుకు ఒక రూపాయి పెట్టాల్సి ఉంటుంది. అలా కాకుండా మార్కెట్‌లో జూట్ బ్యాగ్‌ల వంటివి కొని వాడితే ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు దరి చేరవ్వ. క్యారీ బ్యాగ్‌ను ప్రతిసారి కొనాల్సిన అవసరం ఉండదు. ఇంకా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో చాలామంది అవసరం లేకపోయినా ద్విచక్ర వాహనం వినియోగిస్తుంటారు. బజారుకు వెళ్లాలన్నా, స్నేహితుల్ని కలవాలన్నా మోటార్‌బైక్‌పై వెళుతుంటారు. అదే సైకిల్ పై వెళితే పెట్రోల్ ఖర్చు తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు. 1



## ఆర్టీసి కండెక్టర్ మృతి



రామసముద్రం, మార్చి 11 ప్రభాతవార్త:

రామసముద్రం పంచాయితీ గుంతలపేట గ్రామంలోని వాల్మీకివీధికి చెందిన ఆర్టీసి కండెక్టర్ రమణప్ప(57) శుక్రవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. రమణప్పకు భార్య నాగమణి, ముగ్గురు కుమార్తెలుకలరు. ఆయన మృతి చెందడంతో సహచర ఆర్టీసి ఉద్యోగులు, స్థానిక నాయకులు నివాళులర్పించారు. కుటుంబసభ్యులు కన్నీరు విలపించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి అభిషేకాలు

గోపవరం,మార్చి 11 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు శివార్లలో వెలసిన మహిమాన్విత స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి పాల్గుణ మాస మూడవ శనివారం ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు. శ్రీ స్వామి దివ్య దర్శనంతోనే సకల దోస నివారణే కాకుండా సర్వ కర్మలూ తొలిగి పోతున్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య ఆద్వర్యంలో కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.వీడియో కాల్ ద్వారా ఇతర ప్రాంతాల భక్తులు స్వామి కార్యక్రమాలను వీక్షించారు. హైదరాబాద్‌కు చెందిన వెలిగండ్ల రాజేంద్ర వర్మ దర్మపత్ని నాగహర్షవర్ధినిలు స్వామి వారి దగ్గర అన్న దానానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందచేసారు. శ్రీ స్వామి వారికి ద్రాక్ష పళ్ళు వివిద రకాల పుష్పాలతో జరిగిన అలంకరణను తిలకించిన భక్తులు పులకించి పోయారు.

## ఎస్‌బివిడి సభ కళాశాల వార్షికోత్సవం




పుల్లంపేట, మార్చి 11 ప్రభాతవార్త

గురువుకు దండం పెట్టు... అమ్మానాన్నకు అన్నం పెట్టు అని ఎస్‌బివిడి సభ జూనియర్ కళా శాల విశ్రాంత తెలుగు అధ్యాప కుడు మునిరత్నం విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఎస్‌బివిడిసభ జూని యర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ చదువును ఎవరూ దొంగలించలేరని, అది రోజు రోజుకు పెరుగుతూ ఉంటుందని అదే ఆస్తులు అయితే తరిగిపోయే అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొంటూ చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. గతంలో వార్షికోత్సవాలు జరిగేటప్పుడు ఎంతో బాధతో కళాశాలను విడిచి వెళుతున్న విద్యార్థులు బాధపడేవారని, కాని నేడు ఆ పరిస్థితి లేదని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ పరీక్ష రాసేం దుకు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ప్రతిఒక్కరు ఎంతో అభివృద్ధి లో ముందుకు రావాలంటే కచ్చితంగా విద్యను అభ్యసించాలని ఆయన పేర్కొ న్నారు. ప్రతి విద్యార్థి పరీక్షకు వెళ్లినప్పటి నుండి చివరి నిముషం పూర్తి సమ యాన్ని వెచ్చించి పరీక్ష రాయాలన్నారు. మంచి మార్కులతో మీరనుకున్న లక్ష్యా న్ని సాధించి ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీరాములు, ఇసి మెంబర్ చెంగల్‌రాయుడు, కళాశాల అధ్యాపకులు ప్రసంగించి విద్యార్థులకు పరీక్షలు ఏవిధంగా రాయాలి, జీవితం ఏవిధంగా ఉంటుందనే విష యాలను సవివరంగా వివరించారు. అనంతరం పలురకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో పలురకాల ఆటల పోటీలు, నృత్యాలతో అలరించాయి.

## నేడు ముదివేడు జాతర

కురబలకోట, మార్చి 11 ప్రభాతవార్త :



కురబలకోట మండలం ముదివేడులో వెలసిన శ్రీదండుమారెమ్మ జాతర ఆది, సోమ వారాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర సంద ర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. భక్తుల కోసం ఆలయం వద్ద ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. శనివారం దిగువగొల్లపల్లె నుంచి అమ్మవారికి మహిళలు ఊరేగింపుగా వచ్చి బోణాలు పట్టారు. ఆదివారం రాత్రి చాందీని బండ్లు, చల్లనిపానియాలు బండ్లు కట్టి అమ్మవారికి మొక్కబడులను చెల్లిస్తారు. సోమవారం పగలు తిరుణాల జరగనున్నది.ఈ సందర్భంగా ముదివేడులో గ్రామ సెక్రటరీ రామప్ప, సర్పంచ్ సెహనాజ్‌బేగం వారం రోజుల నుంచి పారి శుద్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఆలయం వద్ద పరిసరాలు పరిశుభ్రం చేసి బ్లీచింగ్, పెనాయిల్ చల్లారు. ఆలయం వద్ద విద్యుత్ స్థంభాలు నాటి వీధిదీపాలను తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఏర్పాటు చేయించారు. మదనపల్లె డిఎస్‌పి కేశప్ప జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసి యాజమాన్యం జాతరకు ప్రత్యేకబస్సు సర్వీసులను నడప నున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం

పెద్ద తిప్ప సముద్రం మార్చి 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పిటిఎం గ్రామంలో స్థానికంగా వెలిసిన శివాలయంలో నిర్వాహ కులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవం గా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నగరం పట్టాభిరామయ్య మాట్లాడుతూ శనివారం రోజు న జరిగిన శ్రీ నర సింహ స్వామి జన్మ నక్షత్రం. స్వాతి నక్షత్రం కావడంతో కర్ణాటక రాష్ట్రం లోని చిక్ బలపురం జిల్లా చింతామణి తాలూకా ఎగువ కోట గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహాలకు గొప్ప వైభవంగా కళ్యాణో త్సవం జరుపు తున్నట్లు ఈ కళ్యాణోత్సవానికి స్థానికులతో పాటుతో వివిధ మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నదాన వితరణ అధిక సంఖ్య లో పాల్గొన్న భక్తులు స్వీకరించారని అక్కడకు చేరిన భక్తులు భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చు కున్నారని స్వాలయం నిర్వాహకులు సనగరం పట్టాభి రామయ్య. ఆలయ సేవకులు తెలిపారు.

## యువగళం యాత్రకు తరలిన తెదేపా నాయకులు

తంబళ్లపల్లె, మార్చి 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు తంబళ్లపల్లె మండలం నుంచి తెదేపా అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అంగళ్ల సమీపంలోని కేజీఎన్ కల్యాణ మండపం నుంచి కార్యక్రమానికి తరలి వెళ్లారు. తంబళ్లపల్లె మండల తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, జుంజురపెంట మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు, బీఎంఆర్ నరహరి ఆధ్వర్యంలో సుమారు 50 మంది టీడీపీ నాయకులు కొండమడుగు క్రాస్ చేరుకొని లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గతంలో ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పీటీఎం నుంచి ప్రారంభించిన ఘనత ఆయనదే అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేసిన సేవలను కొనియాడారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె మండల నాయకులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, మార్చి 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామ సమీపంలోని కొండ ప్రాంతంలో శనివారం జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.9700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని ఇందులో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. వీరిని త్వరలో మైదుకూరు కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.

## వీధి కుక్కలు తరలింపు

దువ్వూరు, మార్చి 11, ప్రభాతవార్త:

దువ్వూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో సర్పంచ్ చెంద్రాయుడు, పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డిలు వీధి కుక్కల తరలింపు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్ర, శనివారం దువ్వూరులోని సుమారు వంద కుక్కలను ట్రాక్టరులో తరలించి అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఇటీవల చికెన్, మాంసం విక్రయ కేంద్రాల వద్ద ఎక్కువ ఉండడంతో పాదాచారులు, వాహనదారులు బెంబేలెత్తేవారు. ప్రజలు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రస్తుతం దొరికిన కుక్కలను అటవీ ప్రాంతానికి తరలించామన్నారు.

## ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త:



అచ్చింతరాయపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ 2వ టోర్నమెంట్‌ను శనివారం వల్లూరు ఎస్సై విష్ణువర్ధన్, తెదేపా నేత కాశీభట్ల మణికంఠశర్మలు కలిసి ప్రారంభిం చారు. వల్లూరు మండలం అచ్చింతరాయపల్లి గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న 2వ క్రికెట్‌ను వారు టాస్ వేసి ప్రారంభించారు. ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిఏపారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సమానమని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ధనుంజయ, అచ్చింతరాయపల్లి గ్రామ ప్రజలు, నాయకులు, పెద్దఎత్తున క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 11, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె మండలంలోని కురునూతల క్రాస్ వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి పూజలు, అర్చనలు నారాయణ స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలం కరించారు. వచ్చిన భక్తులకు దర్శనాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. కార్యక్రమంలో నరసింహరాజు, నాగేంద్రబాబు, వీరయ్య, భక్తులు పాల్గొన్నారు.

## కోడూరు ప్రజా అభివృద్ధికి నాంది

ధ్వజారెడ్డి, సాయి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 11 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలం అభివృద్ధికి నాందిగా తయారవుతుందని ఉప మండలాధ్యక్షుడు ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఏ ప్రభుత్వం చేపట్టని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం విజయవంతంగా డ్రైనేజి, పారిశుద్ధ్యం, సిసిరోడ్లతో పాటు పలురకాల అభివృద్ధి పనులకు నాందిగా రైల్వేకోడూరు పంచాయతి విరాజిల్లుతున్నదని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రైల్వేకోడూరు అభివృద్ధిని నలుదిశలా వ్యాప్తి చెందేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. టోల్‌గేట్ వద్ద బస్టాఫ్, చిట్వేలి రోడ్డులో బస్టాఫ్‌ను ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షకు నిబద్ధులుగా పనిచేస్తున్నా మని, ఈ అభివృద్ధే రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమానికి ఊపిరి పోయనున్నట్లు ధ్వజారెడ్డి, సాయిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఆనాల కవితా చెంగల్‌రెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మార్కెట్ కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్ రాజు, విపిఆర్ కండ్రిక సర్పంచ్ రమేష్‌వర్మ, పలువురు వైసిపి నాయ కులు కరిముల్లా, రవూఫ్, శివయ్య పాల్గొన్నారు.

## విశ్వమానవాళికి చదుపరి 8వ వార్షికోత్సవ మహోత్సవం



కడప వైద్యవిభాగం, మార్చి 11, ప్రభాతవార్త:

కడప నగరం కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న విశ్వ మానవాళిక చదుపరి 8వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేశారు. అనంతరం విశ్వమాన వాళిక చదుపరి శిష్య బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడకు విచ్చేసిన విద్యార్థినీలు భక్తి పాటలు పాడారు.

# అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా

## లోకేష్‌కు మదనపల్లె ఎమ్మెల్యే సవాల్

మదనపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:



మూడన్నరేళ్ళ వైకాపా ప్రభుత్వ పాలనలో మదనపల్లె నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, భూకబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు సవాల్ విసిరారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నారాలోకేష్ యువగళం పేరుతో మదనపల్లెలో పాదయాత్ర నిర్వహించారన్నారు. జనాలు లేని పాదయాత్ర తో లోకేష్ సభ ఏర్పాటు చేసి తనపైన, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలపై చేసిన ఆరోపణలు నిరూపించాలని మండిపడ్డారు. స్థాయికి మించి విమర్శలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో లోకేష్ తనపై పోటీ చేసి గెలిపొందితే రాజకీయ సన్యాసం పొందుతానన్నారు. లోకేష్ ఓడితే ఏం శిక్ష అనుభవిస్తురంటూ ప్రశ్నించారు. సొంత ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పట్టులేక మంగళగిరిలో పోటీ చేసి ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు ఎకరాల జమీనాతో రాజకీయాల్లోకి వచ్చిన చంద్రబాబు ప్రస్తుతం వేల ఎకరాలకు పగడలు ఎత్తారని ప్రశ్నించారు. ఇతరులను విమర్శిం చేటప్పుడు తండ్రి అవినీతి గురించి కూడా తెలుసుకోవాలన్నారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న తనను విమర్శిస్తే సహించేది లేదన్నారు. టిడిపి నాయకులే కబ్జాలకు పాల్పడుతన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఫర్జానారఫి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రశాంత పోలింగ్‌కు సహకరించండి : ఆర్‌డిఒ

మదనపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:



సోమవారం జరగబోయే ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులు సహకరించి ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. శనివారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ నిర్వహణపై తహశీల్దార్లు, పోలీసులు, విఆర్‌ఓలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలన్నారు. పోలింగ్ బూతులోకి ద్రవ పదార్థాలు అనుమతి లేదన్నారు. పోలింగ్ సిబ్బంది కూడా బయట వచ్చి తాగునీరు తీసుకోవాలన్నారు. సిబ్బందితో పాటు ఓటర్లు కూడా పోలింగ్‌స్టేషన్‌లోకి సెల్‌ఫోన్ అనుమతించబడదన్నారు. ఓటర్లు గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, ఏట, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోనే కొనసాగుతా

## పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీధర్



మదనపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ఇతరులు రాజీనామా చేసినా తానుమాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని మాజీ పట్టణ అధ్య క్షులు, నియోజకవర్గ నాయకులు వేల్పుల శ్రీధర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తు పుట్టిన మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీకి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్‌లో ఎంతో మంది మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యారన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# యువగళం విజయంతో పార్టీలో ఉత్తేజం

## పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:




టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మదనపల్లె నియోజకవర్గంలో రెండు రోజులు పాటు చేపట్టిన యువగళం పాదయాత్రతో పార్టీ క్యాడర్‌లో ఉత్తేజం నెలకొందని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్ర విజయవంతానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాధాలు తెలిపారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తాననడం అభినందనీయమన్నారు. మార్కెట్‌యార్డును దత్తత తీసుకొని రైతులను అన్ని విధాల ఆదుకొంటానని చెప్పడం గొప్ప విషయ మన్నారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా టిడిపిలోకి రావడం పార్టీకి మరింత భలం వచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, దొరస్వామి నాయుడు, బాలుస్వామి, నవీన్‌చౌదరి, విజయమ్మ, రామచంద్రా పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో పిల్లలపై శ్రద్ద పెట్టండి

వాల్మీకిపురం, మార్చి 11 ప్రభాతవార్తః



పదవ తరగతి విద్యార్తులకు ఇది పరీక్షల సమయం కనుక తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ద పెట్టాలని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక పాఠశాల ఆవరనలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి హెచ్‌ఎం మాట్లాడుతూ తల్లిదండ్రుల పిల్లలు ఆరోగ్యం పై దష్టిసారించాలని సమయానికి వారికి పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో టీవీలకు, సెల్‌ఫోన్‌లకు పిల్లలు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు చదువుకునేవిధంగా ఇళ్లలో ఆహ్లాదకర వాతావరనం ఉండేలా చూసుకోవాలన్నారు. చదువుకోమని ఎక్కువ ఒత్తిడి పెరగకుండా ధ్యానం, ఆసనాలు నేర్పించే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల్లో భయం పోగొట్టేలా ప్రోత్సహించడం ఎలా అన్న అంశాలను సమావేశానికి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాజూన్, లక్ష్మీకాంత, పుష్పలత, అనూరాధ, శోభారాణి, నాగరత్న, పరహత్ తారాబేగం, సుధారాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆడలేక మద్దెల ఓడు తీరు చంద్రబాబుది

## ఎమ్మెల్లే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 11, ప్రభాతవార్త



ఈనెల 13న జరగబోయే ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో దొంగ ఓట్లు నమోదు చేసి వైసిపి మోసం చేసి గెలిచేందుకు ప్రయత్నం చేస్తుందన్న చంద్రబాబు తీరు ఆడలేక మద్దెల ఓడు అన్న సామెతల ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల భవిష్యత్తు గుర్తించిన చంద్రబాబు ఓటమికి కారణాలు వెతకడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టభద్రులు ఉపాధ్యాయులు ఎలా దొంగకోట్లు నమోదు చేస్తారని ప్రశ్నించారు అడ్డబద్దులు డిగ్రీ సర్టిఫికెట్ ఉంటేనే ఓటు నమోదు అవుతుందని ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులుగా పనిచేస్తుంటేనే ఓటు నమోదు జరుగుతుందని తెలిపారు టిడిపి పాలనలో ఉపాధ్యాయులకు పట్టభద్రులకు ఏమీ తెలియని కారణంగా ఓటమి తప్పదు అని తలంచి వైసిపి పై విమర్శలు చేయడం చంద్రబాబుకు అలవాటేనన్నారు ప్రభుత్వంపై సహేతుకమైన విమర్శలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందన్నారు. కానీ తన రాజకీయ జీవితంలో చంద్రబాబు తీరు మారదని విమర్శించారు. విజ్ఞులైన ఉపాధ్యాయులు పట్ట భద్రులు ఆలోచించి తమ సమస్యలకు పరిష్కారం చూపే ప్రభుత్వాలని ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు సమావేశంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వరకూటి ఓబులరెడ్డి కాకర్ల నాగశేషారెడ్డి బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోపిదిన్నెపల్లె పంచాయతీలో అగ్నిప్రమాదం

తంబళ్లపల్లె, మార్చి 11, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ బళ్లాపురం వాండ్లపల్లెకు చెందిన జరిపిటి సుశీల పూరిగుడిసె శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. వారి పూరిళ్లతో పాటు సుమూరు రూ.లక్ష నగదు, ఇంట్లోని వస్తువులు అగ్నికి బూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే వీఆర్వో విశ్వంధర నాయుడు ప్రమాదం జరిగిన ఇంటిని సందర్శించి పరిశీలించారు. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై అవగాహన

కడప క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాజారెడ్డివీధిలో శనివారం ఎస్సై మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, నియంత్రణకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఎస్సై మధుసూదన్‌రెడ్డి అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడడం అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే ఆ కుటుంబ సభ్యుల మనోవేదన లాంటి దుస్థితి ఎవరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# అక్రమ రవాణా చేస్తున్న మద్యం స్వాధీనం



టి. సుండుపల్లె, మార్చి 11 ప్రభాతవార్త :

మండల కేంద్రము లోని శివాజీ నగర్, వద్ద, బాలకృష్ణ, పొలిమేర పల్లి ఈడిగపల్లి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 48 విస్కీ బాటిల్ లను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.

# చిరుధాన్యాలతో వంటల పోటీలు

కడప కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కడప నగరంలోని గృహిణులకు చిరుధాన్యాలతో ఈనెల 19వ తేదీ వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కల్లూరిస్ డయాబెటీస్ అండ్ ఒబెసిటీ కంట్రోల్ సొసైటీ కల్లూరి రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 2023వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి, భారత ప్రభు త్వం జరుపుకోవాలని సూచించిందని తెలిపారు. అందులో భాగంగా తమ సొసైటీ ఆధ్వర్యంలో వంటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వంటల కొరకు చిరుధాన్యాలను మాత్రమే ఉపయోగించాలని ఆయన సూచించారు. గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు ఈనెల 17వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎన్జీవో కాలనీలోని తమ సొసైటీ అడ్రస్‌ను సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7729988000, 6303422365 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రతినిధుల వైఖరి సరికాదు

కడప ఎడ్యుకేషన్, మార్చి 11, ప్రభాతవార్త:

ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ అనుమతి లేకుండా జిల్లా కార్యవర్గానికి సంబంధం లేకుండా కడపలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రతినిధులు ఏపీటీఎఫ్ కడప జిల్లా శాఖ బ్యానర్ పెట్టుకొని ఎలా నిర్వహిస్తారని జిల్లా కమిటీ సభ్యులు ప్రశ్నించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు రామసుబ్బయ్య, సీపీ ప్రసాద్ మాట్లాడుతూ సంఘంలో అప్రజా స్వామిక విధానాన్ని అనుసరిస్తూ రాష్ట్ర నాయకులు ఏపీటీఎఫ్ నిబంధనావళిని తుంగలో తొక్కుతూ ముందుకు పోవడం శోచనీయమన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అలీఖాన్, చంగల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ సమస్యలు సృష్టించడం పద్ధతి కాదన్నారు. జిల్లా శాఖలకు కూడా హక్కులుంటాయన్నారు. జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఈశ్వరచంద్ర, వీరప్రసాద్, రాజగోపాల్, పద్మజ, చంద్రశేఖర్‌రెడ్డి, బీఎన్‌వీ సత్యం మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును ఎమ్మెల్సీ ఎన్నికల్లో వినియోగించుకోవాలని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. బాలెట్ పేపరులో అంకెలను మాత్రమే ప్రాధాన్యత సంఖ్యగా ఉపయోగించాలని కోరారు. కడప జిల్లా శాఖపై ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నందలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా దాసరి నరసింహులు ఎన్నిక

నందలూరు, మార్చి 11, ప్రభాతవార్త:



నందలూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఓవీ కృష్ణారెడ్డి ఎన్నికల అధికారిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యులు దాసరి నరసింహులును నందలూరు బార్ ప్రెసి డెంట్‌గా 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. షేక్ మహ్మద్ అలీ, వైస్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీ గా గొబ్బిల సుబ్బ రామయ్యను, జాయింట్ సెక్రటరీగా ఎన్.అనదీప్, ట్రెజరర్‌గా వినయ్, లైబ్రేరియన్ సెక్రటరీగా మడపూరి నళినిని, కల్చరల్ సెక్రటరీ హెచ్. ఆనంద కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీగా సయ్యద్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు మల్లికార్జున, మేఘనాధం, శంకర్ పాల్గొని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా దాసరి నరసింహులు స్పందిస్తూ బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనవంతు బార్ పురోభివృద్ధికి నూతన కోర్టు భవనానికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకాలు

గోపవరం,మార్చి 11 ప్రభాతవార్త;





మండలంలోని వల్లెరవారిపల్లెకు శివార్లలో వెలసిన మహిమాణ్విత స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పాల్గుణ మాస మూడవ శనివారం ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు. శ్రీ స్వామి దివ్య దర్శనంతోనే సకల దోస నివారణే కాకుండా సర్వ కర్మలూ తొలిగి పోతున్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.వీడియో కాల్ ద్వారా ఇతర ప్రాంతాల భక్తులు స్వామి కార్యక్రమాలను వీక్షించారు. హైదరాబాద్‌కు చెందిన వెలిగండ్ల రాజేంద్ర వర్మ దర్మపత్ని నాగహర్షవర్దినిలు స్వామి వారి దగ్గర అన్నదానానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందచేసారు. శ్రీ స్వామి వారికి ద్రాక్ష పళ్ళు వివిద రకాల పుష్పాలతో జరిగిన అలంకరణను తిలకించిన భక్తులు పులకించి పోయారు.

# 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## – సిద్దవటం రేంజర్ ప్రసాద్

సిద్దవటం, మార్చి 11, ప్రభాతవార్త:



లంకమల అభయారణ్యంలోని సిద్ద వటం రేంజ్ రోళ్లబోడు, సిద్దవటం బీటుల్లో రెండు బృందాలు గాలింపు చర్యలు చేపట్టి 26 ఎర్రచందనం దుంగలను పట్టు కున్నట్లు సిద్దవటం రేంజర్ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో పట్టుబడిన ఎర్రచందనానికి సంబంధించిన వివరాల ను శనివారం ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకమల అభయారణ్యంలోని రోళ్లబోడు బీటులో, సిద్దవ టం టౌన్ బీటుల్లో శుక్రవారం సాయంత్రం రెండు బృందాలు కూంబింగ్ నిర్వ హించాయన్నారు. కూంబింగ్‌లో భాగంగా రోళ్లబోడు బీటులో 12 ఎర్రచందనం దుంగలు, సిద్దవటం టౌన్ బీటులో 14 ఎర్రచందనం దుంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎర్రచందనం దుంగలను నరికిన వారి కోసం గాలిం పు చర్యలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్టు బీటు అధికారులు రాజశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్, హైమా వతి, అటవీశాఖ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# బాలింతకు రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 11, ప్రభాతవార్త



స్థానిక శ్రీనివాసనగర్‌కు చెందిన శివపార్వతి అనే బాలింతకు రక్తం తక్కువగా ఉండడంతో వారు స్థానిక డొక్కసీతమ్మ అన్నదాన, రక్తదాన సేవా సమితి పర్యవేక్షకుడు, స్థానిక జర్నలిస్ట్ గంజి సురేష్ కుమార్‌ను సంప్రదించారు. వెంటనే ఆయన స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ రక్తనిది కేంద్రం నందు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. 27వసారి రక్తదానం చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# 25 అడుగుల గాంధీ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు

పీలేరు, మార్చి 11 ప్రభాతవార్తః



చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో స్వాతంత్ర్య ఉద్యమకారులు జాతిపిత, మహాత్మాగాంధీ విగ్రహాన్ని 25 అడుగులు పీలేరు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తుండటం గర్వ కారణం అని పీలేరు సర్పంచి హబీబ్ బాషా అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డితో కలిసి శనివారం విగ్రహం ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామని అన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరమణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన గదులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

కడప ఏడురోడ్లు, మార్చి 11, ప్రభాతవార్త:




నగరంలోని హజరత్ అయిషా బాలికల జూనియర్ కాలేజీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా తన తల్లి దండ్రుల జ్ఞాపకార్థం రూ. 16 లక్షలతో నిర్మించిన రెండు తరగతి గదులను శనివారం ప్రారంభించి కాలేజికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ మైనార్టీల బాలికల విద్య కోసం గత 30 సంవత్సరాలుగా పాటుపడుతుందని కేవలం 60 మంది బాలికలతో ప్రారంభించబడ్డ విద్యా సంస్థ ఈనాడు 1200 మంది బాలికలకు ఇంటర్ వరకు విద్య అభ్యసించడం ఆనందకరమని కొనియాడారు. రాబోయే కాలంలో డిగ్రీ కాలేజీ కోసం ఈ సంస్థ ఎదగాలని దాని కోసం తన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా తల్లి ఎస్బీ నూర్జహాన్ బేగం, ఎస్.బి.అర్షద్ బాషా, ఎస్.బి.అహ్మద్ బాషా, ఎస్.బి.ఆసీఫ్ బాషా, పర్వీన్, జహాన్, షాహీన్ జహాన్, యాస్మిన్ జహాన్, యువ నాయకులు షేక్ ఉమేర్, కళాశాల యాజమాన్యం, కార్పొరేటర్లు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ జాతర ఉత్సవాలు

కడప ఏడురోడ్లు, మార్చి 11, ప్రభాతవార్త:





నగరం పాలెంపల్లెలోని రూకవారి పల్లెలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయం జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆ దేవాలయం ఛైర్మన్ పాలెంపల్లి జయభారత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పాలెంపల్లి జయభార్‌రెడ్డి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలను నిర్వహించామని, భక్తులు అశేష జనవాహిని లో పాల్గొని గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. 12వ తేదీ ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి అమ్మవారికి బోనాల కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# అనాథ క్షేత్రాలయంలో అన్నదానం

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త:



కమలలాపురం నగర పంచాయతీ పరిధిలోని అప్పాయపల్లెలో ఉన్న క్షేత్రాలయంలో పుల్లగూర రామకృష్ణ సుబ్బలక్ష్మిల కుటుంబ సభ్యులు క్షేత్రాలయంలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించాలని అనుకొని శనివారం వారి కుమారుడు పుల్లగూర సుబ్బరాయుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రాలయంలోని విద్యార్థులంతా అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులంతా సంతోషంగా ఉండాలని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని విద్యార్థులు ప్రార్థించారు.

# 2 రోజులు మద్యం దుకాణాలు బంద్

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 13వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో కమలాపురం పరిధిలోని మద్యం దుకాణాలను శనివారం సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు సెక్షన్ 135–సి, రెప్రసెంటేషన్ ఆఫ్ ది ఫ్యూపుల్ యాక్ట్ 1951 ప్రకారం మూసివేయాలని ఎక్సైజ్‌శాఖ ఆదేశాలు జారీ చేసిందిది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు జరిగే 16వ తేదీన కూడా కౌంటింగ్ కేంద్ర పరిసర ప్రాంతాల్లో మద్యం దుకాణాలను బంద్ చేయాలని ఉత్తర్వుల్లో తెలిపారు. రాజకీయ పార్టీల ప్రచారంలో భాగంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశముందని మద్యం సరఫరా జరిగే అవకాశం ఉండడంతో ఈ ఆదేశాలు జారీ చేశారు. శనివారం నుంచి సోమవారం సాయంత్రం వరకు మాత్రమే మద్యం షాపులు మూసివేయనున్నారు. అనంతరం యథావిధిగా తెరుచుకోవచ్చని సూచించారు. రెండు రోజులు ఎలాగని మద్యం బాబులు దిగాలుపడుతున్నారు.

# చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

కడప క్రైం, మార్చి 11, ప్రభాతవార్త:



కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎర్రముక్కపల్లి నుంచి ఎస్వీ డిగ్రీ కాలేజీ సమీపంలో న్యాయవాది శివప్రసాద్‌రెడ్డికి సంబంధించిన స్థలంలో వేప చెట్లను నరుకుతుండగా గౌస్‌నగర్‌కు చెందిన కమాల్‌సాబ్ (49) కింద పడి మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుని కుమారుడు కమాల్ బాషా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ ఎన్.వి. నాగరాజు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు అందరి బాధ్యత

కడప ఎడ్యుకేషన్, మార్చి 11, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తేనే వాళ్ల భవిష్యత్తును బంగారు బాటగా తయారు చేయవచ్చని కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్‌లో నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగమణి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ 2022–23 సంవత్సర విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 20 రోజులు మాత్రమే పబ్లిక్ పరీక్షలకు సమయం ఉందని తల్లిదండ్రులు తమ విలువైన సమయాన్ని తమ పిల్లలైనా విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువు విషయంలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇప్పటి దాకా ఉన్న సమయాన్నంతా ఉపాధ్యాయులు, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సామర్థ్యాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందని అయితే ఉన్న కొద్ది సమయాన్ని పరీక్షల సమయంలో తల్లిదండ్రులు విద్యార్థుల కోసం కేటాయించాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులకు విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలను తెలియజేసి ప్రత్యేకంగా ప్రణాళికా ప్రకారం చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీ కృష్ణ పాల్గొన్నారు.

## నెలలో 5రోజులు అన్నదానం

ప్రొద్దుటూరు మార్చి 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని నెలలుగా ప్రతి శనివారం సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాతబస్టాండు దగ్గర శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులు ప్రయాణికులు నిరాశ్రయులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తి ని వ్యక్తం చేశారు. ప్రతి పౌర్ణమి రోజు మైదుకూరు రోడ్ లోని టూ టౌన్ బైపాస్ వద్ద గల చిన్నమ్మ పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద అమ్మవారి దయవల్ల ఇప్పటికి అన్నదానం కొనసాగిస్తున్నానని చల్లా రాజగోపాల్‌యాదవ్ తెలిపారు భవిష్యత్తులో నెలలో ఇంకొక రెండు రోజులు పెంచి ఆరు రోజులు పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, బలపనూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, నాగ ప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, మంగి శివప్రసాద్, నల్లం శంకర్, కొండూరు వెంకటసుబ్బయ్య, గుడిసె హరీష్ ,ఉయ్యాల మధుసూదన్ రెడ్డి, ఆరేటి పల్లె హేమంత్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి

కడప కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త:



మున్సిపాలిటీకి చెందిన మురికి కాలువలతో పాటుగా రెండు అడుగుల స్థలాన్ని ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకుడు ఎం.వి.ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు. శనివారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 49 డివిజన్‌లోని రాయలపంతులపల్లెలో మురికి నీరు పోయేందుకు కాలువ ఉండేదన్నారు. ఇది వరకు ఉన్న కాలువను పూడ్చి వేసి మరో రెండు అడుగుల స్థలాన్ని ఆక్రమించుకొని అదే ప్రాంతంలో మరో చోట కాలువ తీశారని ఆరోపించారు. ఈ విషయం కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌ల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. కాగా ఇదే విషయంగా స్థానిక ఎమ్మెల్యేను కూడా కలిసి వివరిస్తామని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తగు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు. కార్యక్రమంలో ఎక్కలూరు బాల గుర్రప్ప, ఏలూరు సుబ్బరాయుడు, అశోక్, ఎం.రామాంజ నేయులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 11ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మండలం ఆది ఆంధ్రపాలెంలో శనివారం ఎపిఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షుడు కె. ఓబయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం పక్కన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయమన్నారు. అదే స్థాయిలో వెనుకబడిన దళిత గిరిజనుల కోసం కృషి చేసిన జగ్జీవన్ రామ్ విగ్రహం కూడా విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన దగ్గర ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపి ఎమ్మార్పిఎస్ బి.కోడూరు మండల అధ్యక్షుడు జి. శ్రీను, ఉపాధ్యక్షుడు జి. జయరాములు, పోరుమామిళ్ళ మ ండల అధ్యక్షులు వై. శేఖర్, రాజు, పి. ఆల్‌బర్ట్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు



గాలివీడు, మార్చి 11, ప్రభాతవార్త

విద్యార్థులకు చదువుతోపాటు పాటు క్రమశిక్షణ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న,నిర్మలమ్మ లు పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని ఆర్ ఆర్ జి ఆర్ కళాశాల లో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థుల ,డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ భవిష్యత్తు లో ఉన్నత స్థానాలు సాధించి పుట్టిన ఊరును, చదువు చెప్పిన ఉపాధ్యాయులను, చదువుకున్న కళాశాలలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు పాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆర్ ఆర్‌జిఆర్‌లో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్నారని, వివిధ ప్రైవేట్ సంస్థలలో అధిక శాలరీ ప్యాకేజీ లు పొందుతున్నారని గుర్తు చేశారు.రాబోయే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. మీరు కూడా బాగా చదువుకొని ఆ స్థాయికి వెళ్లి కళాశాల పేరును మరింత ఇనుమడింప చేసేందుకు పాటుపడాలని కోరారు. అనంతరం అతిథులు, అధ్యాపకులను దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల గౌరవ సలహాదారులు ఓబుల్ రెడ్డి, విశ్రాంత ఉపధ్యాయులు ఓబుల్ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, అధ్యాపకులు శివప్రసాద్ రెడ్డి,ఈశ్వర రెడ్డి, రాజ సుబ్బారెడ్డి, రమణ,మహేష్ నాయుడు, అయ్యప్ప , జనార్దన్ రెడ్డి, వెంకటేష్ కళాశాల పూర్వ అధ్యాపకులు వలి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే అంకితం

నిమ్మనపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:

ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజాసేవకే అంకితమవుతానని నూతనంగా ఎంపికైన గ్రామ సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండలం వైఎస్ఆర్ పార్టీ తమ సేవలను గుర్తించి ఎంపిక చేసిన ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ మీద ఎంతోనమ్మకంతో పదవి ఇప్పించిన మండల వాసులకు, పార్టీని మరోసారి అధికారంలోకితెచ్చి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సిఎం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో మృతదేహం



నదిలో పడి ఉన్న పురుషుని మృతదేహం

నందలూరు, మార్చి 11 ప్రభాతవార్త

నందలూరు మండలం సోమశిల వెనుకజల్లాల్లోని మదనమోహనాపురం పల్లగుట్ట సమీపంలో జాలరీ అంజి మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకి వెళితే గత నాలుగు రోజుల క్రితం పనికోసం చేపల యజమాని వద్దకు జాలరి రావడం జరిగిందని అక్కడ పని నచ్చకపోవడంతో వెళ్లిపోతానని చెప్పడంతో అతను నిరాకరించడంతో అతనికి తెలియకుండా తిరిగి వెళ్లేక్రమంలో నదిలో పడి మృతిచెందినట్లు స్థానికులు చెప్పారని పోలీసులు తెలిపారు. దీనిపై పలు అనుమానాలు కలుగుతున్నాయని అక్కడ పనిచేసేవాళ్లు అన్నారు. సంఘటనా స్థలానికి చేరుకునే లోపే మృతదేహం మాయమైందని, పరిశీలిస్తున్నామని పోలీసులు అన్నారు. వివరాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## తంబళ్ళపల్లె అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### నియోజకవర్గ వైసిపి నాయకులు సవాల్

కురబలకోట, మార్చి 11 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధిపై మేము చర్చకు సిద్ధమని కురబలకోట ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డిలు ప్రతిసవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారాలోకేష్ పెద్దిరెడ్డి కుటుంబీకులపై ఘాటు విమర్శలకు స్పందిస్తూ నియోజకవర్గ వైసిపి నాయకులు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, లోకసభ ప్యానల్ స్పీకర్‌లపై నారాలోకేష్ ఘాటు విమర్శలు చేయడం తగదన్నారు. నీవు స్థాయిని మరచి విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. నీవు ఎక్కడ అభివృద్ధిపై చర్చకు నీకు దమ్ము, ధైర్యం ఉంటే మా ప్రతిసవాల్‌ను స్వీకరించాలని కోరారు. లేదంటే భేషరత్తుగా వెనక్కి తీసుకోవాలని కోరారు.

## అభివృద్ధికి మారుపేరు పెద్దిరెడ్డి కుటుంబం

### ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్



పీలేరు, మార్చి 11 ప్రభాతవార్తః

రాష్ట్ర అభివద్ధికి చిరునామా పెద్దిరెడ్డి కుటుంబమేనని వైసీపీ నాయకులు కలికిరి ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పార్టీలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారి అభివృద్ధికి తోడ్పాటులో ముందున్న కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబమేనని అటు వంటి కుటుంబాన్ని తెదేపా నాయకులు నారాలోకేష్ తప్పు పట్టడం అసభ్య పదజాలాలు చేయడం సబబు కాదని ఆమె హెచ్చరించారు. మహిళలపై గౌరవం కూడా లేకుండా మాట్లాడుతున్న నాయకులకు రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా బుద్దిచెబుతారన్నారు. మండలంలో ఉన్నత పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా రిటీలకే కట్ట బెట్టడం పెద్దిరెడ్డి కుటుంబానికే సాధ్యమని ఆమె అన్నారు. లోకేష్ మరోసారి పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శిస్తే బీసీ మహిళలు మూకుమ్మడిగా సమాధానం చెప్పాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

## వైభవంగా నభీకోట గంగమ్మ కల్యాణం



కడప వైద్యవిభాగం, మార్చి 11, ప్రభాతవార్త:

కడప నగరం స్థానిక నభీకోటలో వెలసిన శ్రీ గంగమ్మ ఆలయం జాతరలో భాగంగా శనివారం ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకం, అనంతరం శ్రీ గంగాదేవి కల్యాణం ఆలయ కమిటీ ఛైర్మన్ గాజుల సుబ్రమణ్యం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేద పండితులు భక్తుల సమక్షంలో వైభవంగా నిరవహించారు. అనంతరం చేరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం వద్ద ఎత్తున నిర్వహించారు. రాత్రి పురవీధుల్లో అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి బోనాలు సాయంత్రం అర్చన మంగళహారతిలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ గాజుల సుబ్రమణ్యం తెలిపారు. అమ్మవారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తమ మొక్కుబడులు తీర్చుకొని భక్తి శ్రద్ధలతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కర్ణాటక ప్రజలతో లోకేష్ పాదయాత్ర సిగ్గుచేటు

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

పెద్దతిప్ప సముద్రం మార్చి 11, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర చేపట్టిన తెలుగు దేశం పార్టీ జాతీయ నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేదని తంబళ్లపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పెద్ద రెడ్డి ద్వారకనాథరెడ్డి విమర్శించారు. రంగసముద్రం గ్రామపంచాయతీ లోని కుర్ర వాండ్లపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు కొండ సిద్ధార్థ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర వల్ల ఒరిగేది ఏమీ లేదని ఆయన అన్నారు. నారా లోకేష్ తంబళ్లపల్లిలో పోటీ చేస్తావా నేను రెడీ నువ్వా నేనా పోటీ పడదాం అంటూ సవాల్ విసిగారు. కుప్పంలో తెలుగు దేశం పార్టీ ఏమాత్రం చేసిందో అక్కడ ఉండే ప్రజలకు తెలుసునని తంబళ్ల పల్లి నియోజకవర్గం ఇంకా ఎంతో గొప్పగా అభివృద్ధి చేసిన ఘనత తమదేనని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగించడం ఆ పాదయాత్రకు ప్రజల ఆదరణ లేక పక్కనున్న కర్ణాటక రాష్ట్రం నుంచి డబ్బులు ఇచ్చి ప్రజలను రప్పించి పాదయాత్ర కొనసాగిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి. మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. సచివాలయాల కన్వీనర్ డ్రిప్ రమణ. వైసీపీ నాయకులు కొండ సిద్ధార్థ. సర్పంచులు సుబ్బారెడ్డి. భాస్కర్ నాయుడు బాబు రెడ్డి అనసూయ మంజునాథరెడ్డి. ఉపసర్పంచ్ ఆసిఫ్ ఎంపిటీసీలు కార్యము చంద్ర.ఉత్తన్న. ఉప సర్పంచ్ ఆషిఫ్. బి.కొత్తకోట మాజీ ఎంపీపీ పా గొండ హలీల్ పి రఫీ. ఎం ఎం ఫయాజ్.నక్క మహేష్. సాయి. బసిరెడ్డి.అభినాష్ రెడ్డి. ఆరబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర.కో ఆప్షన్ ఖాదర్ వలీ. వైసిపి నాయకులు కొట్టి మల్లికార్జున. సికిందర్. ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర సింగల్ విండో డైరెక్టర్ జయచంద్ర రెడ్డి.మల్లెల కృష్ణారెడ్డి. రాజన్న పాల్గొన్నారు.

## హామీలు ఇచ్చారు.. విజయవంతంగా నెరవేర్చారు

### ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా కొరముట్ల శ్రీనివాసులు పరిపాలన ఎపిఎండిసి ఎంప్లాయిస్



వైసిపి కార్యాలయంలో ఎపిఎండిసి కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 11 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అనే కార్యక్రమం ద్వారా ఎపిఎండిసిలో పనిచేస్తున్న కార్మికులకు మంత్రి ఆదేశాలు విజయవంతంగా పని చేసినందుకు శనివారం ఎపిఎండిసి ఎంపాయిస్, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సి నేతలు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ఘనంగా పూలమాలలతో, శాలువాలతో ముంచెత్తారు. కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఎపిఎండిస్ ఎంప్లాయిస్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో విజయవంతంగా పూర్తి చేసినందుకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తమ కుటుంబాలను పూర్తిస్థాయిలో సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వడం పట్ల శనివారం కొరముట్ల శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన నూరేళ్ల కొనసాగించాలని పాల్గొన్న కార్మికులు ఆకాంక్షించారు.

## నారా లోకేష్ మాట్లాడే పద్ధతి నేర్చుకో

### సిఎంను విమర్శించే స్థాయి మీది కాదు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 11

ప్రభాతవార్త:



విలేకరులతో మాట్లాడుతున్న సీనియర్ నాయకులు పర్వతం విజయ్‌కుమార్‌రెడ్డి

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మొదట మాటలు నేర్చుకొని మాట్లాడాలని వైసిపి ప్రజా నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని విమర్శించే స్థాయి మీకు తగదని వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్‌మెంబర్ పర్వతం విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో దొంగదారిన ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ఎదిగిన నారా లోకేష్ ముఖ్యమంత్రిని, ఎంపిని విమర్శించేస్థాయి లేదని, దీనిపై ప్రజా వేదికను ఏర్పాటు చేస్తే తానే వస్తానని నారా లోకేష్‌కు సవాల్ విసిరారు. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నందమూరి వంశాన్ని పక్కనపెట్టి నందమూరి బాలకృష్ణకు పదవి ఇవ్వకుండా తన కుమారుడు నారా లోకేష్‌కు మంత్రి పదవి ఇచ్చుకొని మోసగాడి ప్రకటనలతో నందమూరి వంశాన్ని నాశనం చేస్తున్నారని, ముఖ్యంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జబర్‌దస్త్ కామెడిషోగా తయారైందని పర్వతం విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మొదట నారా లోకేష్ భాష అనువాదం తెలుసుకొని మాట్లాడాలని విజయ్‌కుమార్ హితవు పలికారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికబద్ధంగా చదవాలి

- ఎంఈవో నాగయ్య

బద్వేలు అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త :



ఎంఈవో నాగయ్య.

10వ తరగతి విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యా శాఖాధికారి నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో వారు మాట్లాడుతూ రాబోవు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మనో ధైర్యంగా ఏకాగ్రత, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి విద్యార్థి లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. పరీక్షా సమయంలో టీవి, మొబైల్‌కు, ఆటలు తదితర వాటికి దూరంగా ఉండాలని, ఈ సమయం చాలా విలువైనదని, పరీక్షలకు అతి తక్కువ సమయం మాత్రమే ఉందని, ప్రతి విద్యార్థి ఇప్పటి నుండే కష్టపడి బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలన్నారు. ఎస్ఎస్‌సి పరీక్షలకు మరో 20 రోజులు మాత్రమే గడువు ఉందని, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు 10వ తరగతి కీలకం అన్నారు. ఒత్తిడికి గురికాకుండా బాగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందించాలి



పెండ్లిమర్రి, మార్చి 11, ప్రభాతవార్త:

నేషనల్ డి వార్మింగ్ డే ఆధారంగా ఎస్.అల్తాఫ్ హుసేన్ మండల అభివృద్ధి అధికారి పెండ్లిమర్రి వారి ఆధ్వర్యంలో అల్బెండజోల్ నులిపురుగులకు ఇచ్చే మాత్రలు మండలంలోని ప్రతి స్కూలుకు, ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కు ఏఎన్ఎంల ద్వారా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలాన్ని నులిపురుగుల రహిత మండలంగా చేయాలని కోరారు. ఇందులో సమీరా మెడికల్ అధికారి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ వినయ్‌కుమార్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఏఎన్ఎంలు, ఎంఈవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## 692 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

### - ఐదుగురిపై కేసు నమోదు

సిద్దవటం, మార్చి 11, ప్రభాతవార్త:

మండలంలోని మూలపల్లి గ్రామం వద్ద శనివారం 692 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. మూలపల్లి గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 692 బస్తాల బియ్యం రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న టాటా సుమో, బియ్యాన్ని తరలిస్తున్న ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. పట్టుబడిన బియ్యాన్ని తహసీల్దారుకు అప్పగించనున్నట్లు ఎస్సై తెలిపారు.

## కెఎస్ఆర్ఎం కళాశాల వ్యాయామకారునికి గోల్డ్‌మెడల్ ప్రధానం



కడప, మార్చి 11 ప్రభాతవార్త :

మహారాష్ట్రలోని (యావత్మాల్ )లో జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఇటీవల మార్చి (3 -5)వ తేదీలలో అంతర్జాతీయ సిస్టోబాల్ ఛాంపియన్షిప్-2023 పోటీలలో భారత్ వర్సెస్ బాంగ్లాదేశ్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ క్రీడా పోటీలలో కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల లో వ్యాయామ అధ్యాపకులుగా పనిచేస్తున్న వంశీ నాయక్ ప్లేయర్‌గా గెలుపొందినందుకుగాను బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) స్పందిస్తూ చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో సిస్టోబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్లేయర్ గా గెలుపొంది బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అదేవిధంగా భారతదేశానికి ఉత్తమ సేవలు అందించాలని, ప్రశంసలు కురిపించారు. అనంతరం కళాశాల యాజమాన్యం, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, విభాగాల హెచ్.ఓ.డిలు, డీన్లు, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన వంశీ నాయక్‌కు అభినందనలు తెలియజేశారు.

## వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగం : తులసిరెడ్డి

వేంపల్లె, మార్చి 11, ప్రభాతవార్త :



వైకాపా పాలనలో రాష్ట్రంలో సాగునీటి రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని కనీసం 2023-24 బడ్జెట్‌లోనైనా సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లెలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని, వ్యవసాయానికి సాగునీటి రంగం గుండెకాయలాంటిదన్నారు. అటువంటి సాగునీటి రంగానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి ఖర్చు చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు మొదటి నుండి కూడా సాగునీటి రంగానికి 15 నుండి 17శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేసేదన్నారు. అందువల్లనే శ్రీశైలం రిజర్వాయరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజి, ధవళేశ్వరం బ్యారేజి పూర్తయ్యాయన్నారు. తెదేపా, వైకాపాలు సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది బడ్జెట్‌లోనైనా 15శాతం నిధులు సాగునీటి రంగానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కమ్మ సంక్షేమ సంఘం కార్యాలయ స్థల వితరణ

రాజంపేట అర్బన్, మార్చి 11

ప్రభాతవార్త



కమ్మ సంక్షేమ సంఘం కార్యాలయానికి స్థల వితరణ చేసిన పాండురంగయ్య నాయుడు కుటుంబ సభ్యులు

అన్నమయ్య జిల్లా కమ్మ సంక్షేమ సంఘ కార్యాలయ నిర్మాణానికి కొమ్మివారిపల్లె గ్రామానికి చెందిన కొల్లపనేని పాండు రంగయ్యనాయుడు కుటుంబ లక్షలు విలువ చేసే 25 సెంట్ల స్థలాన్ని వితరణ చేసింది. సుమారు కోటి రూపాయలు విలువ చేసే స్థలాన్ని కొల్లపనేని కుటుంబం దానం చేసిన నేపథ్యంలో స్థానిక ఎబి చంద్రారెడ్డి కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో దాతలను కమ్మ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లపూటి శివనారాయణచౌదరి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కాకతీయ సేవాసమితి కువైట్ సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు. పాండురంగయ్యనాయుడు దంపతులతో పాటు ఆయన కుమారుడు రాంబాబు దంపతులను రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వనాథ్‌నాయుడులు ఘనంగా గజమాలతో, దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివనారాయణచౌదరి మాట్లాడుతూ భవిష్యత్తులో దాతలందరి సాయంతో కార్యాలయాన్ని దిగ్విజయంగా చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లి రెడ్డయ్యనాయుడు, ఉపాధ్యక్షుడు నాగినేని నవీన్‌నాయుడు, వెంకటేష్‌నాయుడు, దగ్గుపాటి వెంకటేష్‌నాయుడు, రాజశేఖర్‌నాయుడు, టి.లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షుడు పిడికిటి నాగేశ్వరరావు, కొండూరు కొండయ్యనాయుడు, బాపనయ్యనాయుడు, అమ్మినేని అజయ్‌నాయుడు, పి.కె. నాగినేని నాగేశ్వరరావు, నరేష్‌బాబు, సంజీవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభంగా ప్రారంభమైన పాలేటమ్మ తిరుణాల



చిన్నమండె, మార్చి 11 ప్రభాతవార్త

చిన్నమండెం:-మండలంలోని దిగువగొట్టి వీడు నందు వెలసిన పాలేటమ్మ అమ్మవారి తిరుణాల శనివారం అంగరంగ వైభవంగా ఆసాధివారు గంగమ్మ ఆగము చెప్పడంతో ప్రారంభమైనది. తిరుణాల సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.మొక్కుబడులు ఉన్నవారు చందినీబండ్లు బండ్లు కట్టి మొక్కుబడులను తీర్చుకున్నారు. భజనలు డాన్సులతో అమ్మవారి తిరుణాల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం, ఉదయం మొక్కుబడిఉన్న భక్తులు జంతు భలులతో మొక్కులు తీర్చుకోనున్నారని గ్రామ ప్రజలు తెలియజేసారు. బంధు మిత్రులతో తిరుణాల వైభవంగా నిర్వహించారు.

